# India declares one-day national mourning on demise of President of the UAE and Ruler of Abu Dhabi

May 13, 2022

## యూఏఈ అధ్యక్షుడు మరియు అబుధాబి దేశాధినేత మరణంతో ఒక రోజు జాతీయ సంతాపాన్ని ప్రకటించిన భారత్

మే 13, 2022

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు మరియు అబుధాబి దేశాధినేత గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ నేడు తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో, ఆయనకు గౌరవ సూచకంగా రేపు, అంటే 2022 మే 14న భారత ప్రభుత్వం ఒక రోజు జాతీయ సంతపాన్ని ప్రకటించింది. క్రమం తప్పకుండా  జాతీయ పతాకాన్ని ఎగురవేసే భారత్‌లోని అన్ని భవనాలపై సంతాప దినం రోజున జాతీయ జెండాను సగం అవనతనం చేసి ఎగురవేస్తారు అలాగే ఆ రోజున ఎలాంటి అధికారిక కార్యక్రమాలను నిర్వహించరు.

గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మరణం పట్ల భారత రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ మరియు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కూడా సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన రాజనీతిజ్ఞుడు ఇంకా దూరదృష్టి గల నాయకుడు అని వారు తమ సందేశాల్లో పేర్కొన్నారు. అలాగే భారత్-యూఏఈ ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో ఇంకా యూఏఈలోని భారతీయ కమ్యూనిటీ యొక్క సంక్షేమానికి ఆయన చేసిన కృషిని వారు గుర్తుచేసుకున్నారు.

**న్యూఢిల్లీ**
**మే 13, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.